క్లుప్తంగా

బాణసంచా అమ్మకాలు ప్రారంభం



బాణసంచాను విక్రయాలను ప్రారంభిస్తున్న స్టీల్‌ప్లాంట్ సీజీఎం గాంధీ

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కోపరేటివ్ స్టోర్స్ ఆధ్వర్యంలో శనివారం బాణసంచా అమ్మకాలు ప్రారంభమయ్యాయి. స్థానిక అంబేడ్కర్ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన అమ్మకాలను స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ సీజీఎం జి.గాంధీ ప్రారంభించారు. ఈనెల 12 మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మకాలు కొనసాగుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోపరేటివ్ స్టోర్స్ అందిస్తున్న సేవల్లో భాగంగా సభ్యులకు నాణ్యత, సరసమైన ధరలకు దీపావళి బాణసంచా అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. కోపరేటివ్ స్టోర్స్ అధ్యక్షుడు బి.టి. జగదీష్, కార్యదర్శి నాగభూషణం, ఉపాధ్యక్షులు ఆకుల నూకరాజు, డైరెక్టర్లు డి.నాగబాబు, లోకేష్, ఎ.వి.ఎస్. సత్యనారాయణ, స్టోర్స్ బిజినెస్ మేనేజర్ ఎస్. బంగార్రాజు పాల్గొన్నారు.

996వ రోజుకు ఉక్కు దీక్షలు



దీక్షలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కార్మికులు చేస్తున్న ఉద్యమంలో దేశంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు కూర్మన్నపాలెం కూడలి వద్ద జరుగుతున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 996వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో వివిధ సంస్థలకు చెందిన కార్మికులు పాల్గొని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి వార్షికోత్సవం నేడు

అగనంపూడి: శ్రీసత్యసాయి భజన మండలి, సేవా సమితి అగనంపూడి 17వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, హనుమాన్ చాలీసా, పారాయణం, సాయంత్రం వేదపఠనం, అష్టోత్తర పూజ, నామసంకీర్తన అనంతరం బాలవికాస్ పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

మాజీ సైనికుడి మృతికి సంతాపం



మాజీ సైనికుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

పెదగంట్యాడ: ఇండియన్ ఆర్మీలో సైనికుడిగా పని చేసిన పల్లం పెంటయ్య సేవలు మరువలేమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోని నడుపూరులో నివాసం ఉంటున్న పెంటయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం సంతాప సభ నిర్వహించారు. పెంటయ్య చిత్ర పటానికి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మేజర్ పీవీ రావు, మాజీ కెప్టెన్ హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ సైనికులు, జాగారపు శ్రీను, పల్లం యాదగిరి, పల్లం కనకారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష..దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి
- 68వ వార్డులో 472 మందికి వైద్యం
- 75వ వార్డులో 607 మందికి



శిబిరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కేస్‌షీట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



నేత్ర వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు



68వ వార్డు రాంనగర్‌లో మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



దంత పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



పౌష్టికాహార ప్రదర్శన వద్ద పదార్థాలు రుచి చూస్తున్న వైద్యాధికారి రమేష్‌బాబు

పెదగంట్యాడ: జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శమని, ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తోందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 75వ వార్డు దుర్గవానిపాలెం సచివాలయ పరిధి నెల్లిముక్కు పీహెచ్‌సీ వద్ద శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందుతోందన్నారు. వైద్య శిబిరంలో 607 మందికి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు రమేష్‌బాబు, హేమలత, జె.విజయలక్ష్మితోపాటు మరొకందరు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోన్-6 జోనల్ కమిషనర్ పి.సింహాచలం, ఏఎంవోహెచ్ కిరణ్‌కుమార్, తనకాల సత్యనారాయణ, బుజ్జి, భూలక్ష్మి పాల్గొన్నారు.

పేదలకు సంపూర్ణ ఆరోగ్యమే సీఎం లక్ష్యం

అక్కిరెడ్డిపాలెం: పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. శనివారం 68వ రాంనగర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదలకు వైద్యం అందిస్తున్న నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. గతంలో మహానేత స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందించి గొప్ప మనసు చాటుకున్నారన్నారు. ఆనాడు స్వర్గీయ వైఎస్సార్ పాలన రామరాజ్యాన్ని తలపిస్తే ఈనాడు ఆయన తనయుడు వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి స్వర్ణయుగ పరిపాలన అందిస్తున్నారన్నారు. అనంతరం వైద్యం శిబిరంలో రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. వార్డు పీహెచ్‌సీ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరంలో 472 మందికి సేవలు అందించామన్నారు. వైద్యులు డాక్టర్ ఎన్.లక్ష్మీ ప్రసన్న, టి.పుష్పలత, పొట్నూరు ధరణి, దీప్తి (డెంటల్) వైద్య సేవలు అందించారు.. గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడివాడ లతీష్, వార్డు అధ్యక్షుడు వరదాడ వెంకట రమణ, సచివాలయ కన్వీనర్లు సయ్యద్ చినహుస్సేన్, బుంగా అచ్యుతరావు, టి.రవి, నాయకులు ఆదిబాబు, కిలారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సుయాత్రను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక బీసీ రోడ్డులోని టీఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని అన్ని వార్డుల ముఖ్య నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న మధ్యాహ్నం పాత గాజువాక జంక్షన్‌కు యాత్ర చేరుకుంటుందని తెలిపారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కార్పొరేటర్లు బొడ్డు నర్సింహపాత్రుడు, మహ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, ఉరుకూటి చందు, రాజాన రామారావు, డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, మాటూరి శ్రీనివాసరావు, రోజారాణి, రాజాన వెంకటరావు, మార్టుపూడి పరదేశి, యువశ్రీ, ధర్మాల శ్రీను, దొడ్డి రమణ, గుడివాడ లతీష్, గొందేశి వెంకటరమణారెడ్డి, బొడ్డ గోవింద్, వెంపాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలతో ప్రతిఘటిస్తాం



ప్రజా రక్షణ భేరీ యాత్రలో కార్మికుల సమస్యలపై మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కూర్మన్నపాలెం: రాష్ట్ర ప్రజానీకంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలతో ప్రతిఘటిస్తామని సీపీఎం కార్యవర్గ సభ్యులు ఏ.వీ.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా రక్షణ భేరీ బస్సు యాత్రను స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ వద్దకు చేరుకుంది. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. సభనుద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ అంతరాలు లేని రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యామ్నాయ విధానాలను వివరిస్తూ యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర సీపీఎం కార్యవర్గ సభ్యులు లోకనాథం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలతోనే ప్రభుత్వాలపై ప్రజలు ప్రతిఘటించాలన్నారు. రాష్ట్ర సీఐటీయూ ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను పక్క రాష్ట్రాలు తిప్పికొట్టడంతో కేంద్రం తన నిర్ణయాలను మార్చుకున్న సందర్భాలూ ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణపై మరింత స్పందించి కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రాష్ట్ర సీపీఎం పార్టీ కార్యవర్గ సభ్యులు ధనలక్ష్మి , 78వ వార్డు కార్పొరేటర్ గంగారావు, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఆదినారాయణ, నీరుకొండ రామచంద్రరావు, అయోధ్యరామ్, యు.రామస్వామి, ప్రసాద్, సీపీఎం నాయకులు, సీఐటీయూ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతతోనే ఆర్ట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్



వేడుకలో ప్రసంగిస్తున్న ఐఐఎం విశాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్

ఉక్కునగరం: అకౌంటబిలిటీ, రెస్పాన్సిబిలిటీ, పారదర్శకత పైనే ఆర్ట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ ఆధారపడి ఉందని ఐఐఎం విశాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో శనివారం జరిగిన విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. మనిషి గుండే తన మనస్సాక్షికి మూలాధారమన్నారు. నైతికత, నీతిధర్మాలను, విలువలు మనిషిని ఉత్తమంగా నడిపిస్తాయన్నారు. స్టీల్ ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ మాట్లాడుతూ అవినీతి అరికట్టడంలో డిజిటలైజేషన్‌ను విస్తృతంగా అనుసరించాలన్నారు. స్టీల్‌ప్లాంట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. కరుణరాజు మాట్లాడుతూ అవినీతి నిరోధక సంస్థలు చెక్ పాయింట్లుగా వ్యవహరించి అన్ని రకాల అవినీతి పద్ధతులకు నిరోధకంగా పనిచేస్తాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ డైరెక్టర్లు ఎ.కె. బాగ్చీ, ఎస్.పి. పాండే, సీఐఎస్‌ఎఫ్ కమాండెంట్ అఖ్తర్ మహ్మద్ హనీఫ్ పాల్గొన్నారు.

వచ్చేనెల 9న లోక్ అదాలత్



సమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తి షణ్ముఖరావు, న్యాయవాదులు

గాజువాక: గాజువాక కోర్టు కాంప్లెక్స్‌లో వచ్చేనెల 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ శిబిరాన్ని విజయవంతం చేయాలని 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి షణ్ముఖరావు కోరారు. ఈ శిబిరం నిర్వహణపై న్యాయవాదులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ శిబిరంలో అన్ని రకాల సివిల్, క్రిమినల్ వివాదాలు, ఇన్సురెన్స్, రెవెన్యూ కేసులపైనా విచారణ నిర్వహించి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి కక్షిదారుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.స్వామి, కోశాధికారి పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

8న ఉక్కు దీక్షకు మాజీ ఉప కులపతులు మద్దతు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ దీక్షకు మాజీ ఉప కులపతులు ఈనెల 8న మద్దతు ప్రకటించనున్నారని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ తెలిపారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఈనెల 8కు 1000వ రోజుకు చేరుకుంటున్నాయన్నారు. ఆ రోజు పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఆ రోజు అంబేడ్కర్ యూనివర్సిటీ మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ హెచ్. లాలా లజపతిరాయ్, నాగార్జున యూనివర్సిటీ మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ వి.బాలమోహన్, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ మాజీ ఉప కులపతి డాక్టర్ శ్యామ్ ప్రసాద్, రాయలసీమ యూనివర్సిటీ మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ జీవీ ప్రభాకర్, ఏయూ మాజీ వీసీ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, విక్రం సింహపురి యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ రొక్కం ప్రభాకర్‌లు సంఘీభావం తెలపనున్నారు. ఈ కార్యక్రమానికి స్టీల్‌ప్లాంట్ కార్మికులు, అభిమానులు, సానుభూతిపరులు హాజరుకావాలని ఆయన కోరారు.

వైభవంగా తిరుమల బాలాజీ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



శ్రీదేవి, భూదేవి సహిత తిరుమల బాలాజీ ఉత్సవ విగ్రహాను ఊరేగిస్తున్న దృశ్యం

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్‌లోని ఎస్టీబీఎల్ ప్రాంగణంలో శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో బాలాజీకు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం వేకువ జామునే తోమాల సేవ నిర్వహించారు. రాత్రి శ్రీదేవి, భూదేవి సహిత తిరుమల బాలాజీకు విశేష పుష్పాలతో సహస్ర నామార్చన నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు, ఎస్టీబీఎల్ ప్రతినిధులు, కోలాటం నడుమ, సన్నాయి వాయిద్యాల మధ్య బాలాజీను పల్లకీలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రం ట్రస్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

వెండి చీరలలో మెరిసిన వాసవీమాత



వాసవీమాతను దర్శించుకుంటున్న తిప్పల దేవన్‌రెడ్డి

పెదగంట్యాడ: జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోని నడుపూరు జ్ఞానమందిరంలో పూజలందుకుంటున్న వాసవీమాత వెండితెరలో భక్తులకు శనివారం దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారికి 101 రకాల పిండి వంటకాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులు కుంకుమపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడ్డు కృష్ణారావు, కార్యదర్శి కులుకూరి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ 64వ వార్డు అధ్యక్షుడు ధర్మాల శ్రీను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులుకూరి మంగరాజు, బెల్లాల నాగేశ్వరరావు, వంకతాటి నర్సింహమూర్తి, బొడ్డు వెంకటరావు, బెల్లాల పెంటిబాబు, బచ్చు సోమరాజు, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు కేంద్రాల పరిశీలన



అగనంపూడిలో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి



04జిడబ్ల్యూకె01: ఓటర్ల నమోదు శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్సీ సింహాచలం

గాజువాక: ఓటర్ల నమోదు కోసం గాజువాక నియోజకవర్గంలో ఎలక్షన్ సెల్ అధికారులు శనివారం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. గాజువాక ఓటర్ల నమోదు అధికారి డి.లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 302 పోలింగ్ కేంద్రాలవద్ద బీఎల్వోలు ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులను స్వీకరించారు. 2024 ఓటర్ల జాబితాల ఫైనల్ పబ్లికేషన్ కోసం ముసాయిదా జాబితాలను ఆయా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. చేర్పులు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలను స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కోరారు. వివిధ పోలింగ్ కేంద్రాల్లో శిబిరాల నిర్వహణను జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, తహసీల్దార్లు శ్రీవల్లి, రమాదేవి, జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్‌బాబు, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శ్రీలక్ష్మి తదితరులు పర్యవేక్షించారు.

అగనంపూడి: రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానందశర్మ (పూర్ణ) సారథ్యంలో 79వ వార్డు శనివాడ వేపచెట్టు కూడలి, 85వ వార్డులో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు కేంద్రాలను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వరకు మాత్రమే నమోదుకు అవకాశం ఉందని, కొత్త ఓటర్ల, స్థానికంగా నివాసముంటూ వేరే ప్రాంతంలో తొలగింపబడిన ఓటర్లు విధిగా తమ ఓట్లను నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలనుకొనే వారికి మంచి అవకాశం అన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ మాట్లాడుతూ ఓటర్ల నమోదు కేంద్రం వద్ద అలాగే 85వ వార్డు మినీ జగదాంబ జంక్షన్, అగనంపూడి, పినమడక కృష్ణ మందిరం వద్ద నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అందుబాటులో ఉన్న జాబితాలో పేర్లు సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తమ్మిన శ్రీహర్ష, గొలగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు. 85వ వార్డు పెదమడకలో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు కేంద్రాన్ని గాజువాక తహసీల్దార్, గాజువాక నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ తోట జ్వాలా పరిశీలించారు. వచ్చే సాధారణ ఎన్నికల సందర్భంగా ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని, అభ్యంతరాలతోపాటు కొత్త ఓట్లు నమోదుకు ఆదివారం వరకు అవకాశం ఉందన్నారు.

ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి స్పందన

కూర్మన్నపాలెం: గాజువాక నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ మేరకు జీవీఎంసీ 86వ వార్డులో 6 కేంద్రాల్లో 18 పోలింగ్ సెంటర్లనూ, 87వ వార్డులో 7 కేంద్రాల్లో 22 పోలింగ్ కేంద్రాల్లోనూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఓటర్లు తమ ఓటరు కార్డులో మార్పులు,చేర్పులు చేసుకోవడంతో పాటు నూతన ఓటర్లు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు.

హిందూజాలో ఉపాధి కల్పించాలని ఆందోళన



హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న నిర్వాసితులు

పెదగంట్యాడ: హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన తమకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హిందూజా ఎదుట శనివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతులను పట్టించుకోకుండా భూములు ఇవ్వని వారికి మాత్రమే ఉద్యోగాలు ఇస్తున్నారని ఆరోపించారు. నకిలీ సర్టిఫికెట్లు, లక్షలాది రూపాయలు లంచాలు ఇచ్చిన వారికి మాత్రమే ఉపాధి కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా హిందూజా యాజమాన్యం స్పందించి నిజమైన నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

157 యూనిట్ల రక్తం సేకరణ



రక్తదానం చేస్తున్న యువకులు

అక్కిరెడ్డిపాలెం: రక్తదానం ప్రాణదానంతో సమానమని సౌత్ ఏసీపీ త్రినాథ్ అన్నారు. శనివారం 69వ వార్డు చుక్కవానిపాలెం పీహెచ్‌సీ వద్ద విశాఖ బ్లడ్ సెంటర్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తుంగ్లాంకు చెందిన కాకి కుంచారావు జ్ఞాపకార్థం రక్తదానం శిబిరం నిర్వహించారు.157 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు యువకులు తెలిపారు.

ఎమ్మెల్యే నాగిరెడ్డిని కలిసిన సీఐ ఎర్రంనాయుడు



న్యూపోర్టు పోలీస్‌స్టేషన్ సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎర్రంనాయుడు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు. –పెదగంట్యాడ

క్రికెట్ టీంకు ఏయూ విద్యార్థినులు



ఎంపికైన విద్యార్థినులు

ఏయూక్యాంపస్ : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర అండర్-15 మహిళా క్రికెట్ జట్టుకు ఏయూ ఆంగ్ల మాధ్యమం విద్యార్థినులు పి.వి.ఎల్.ఎస్. పరిమళ, పి.జె. గాయిత్రి ఎంపికయ్యారు. వీరిద్దరు ఏయూ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల కరస్పాండెంట్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్ సుధారాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. క్రీడల్లో రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

బస్సు యాత్ర ఏర్పాట్ల పరిశీలన



పాతగాజువాక జంక్షన్‌లో రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

అక్కిరెడ్డిపాలెం: సోమవారం జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రూట్‌మ్యాప్‌ను పోలీసులు పరిశీలించారు. పాతగాజువాక జంక్షన్‌లో బస్సు యాత్ర బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం పోలీస్ అధికారులు ప్రధాన జంక్షన్లను పరిశీలించారు. పాతగాజువాక జంక్షన్ నుంచి కణితి రోడ్డుకు వెళ్లే రహదారిని, సభాస్థలిని పరిశీలించారు. ఈ సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తీసుకోవల్సిన చర్యలను సమీక్షించారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ ఆదేశాలతో ఏడీసీపీ ట్రాఫిక్ జి.శ్రీనివాసరావు, ఏసీపీ జోన్ 2 ట్రాఫిక్ రాజీవ్ కుమార్, సౌత్ ఏసీపీ త్రినాథ్, ట్రాఫిక్ ఏసీపీ, గాజువాక ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ రెడ్డి, లా అండ్ ఆర్డర్ సీఐ ఎల్. భాస్కరరావు పాల్గొన్నారు.

మిండి పీహెచ్‌సీ ప్రారంభం రేపు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు మిండి చెరువు వద్ద నిర్మించిన పీహెచ్‌సీని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించనున్నట్లు 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, లతీష్ శనివారం తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడు, మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, తానేటి వనిత, సిదిరి అప్పలరాజు, విడదల రజని, గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.

పాదయాత్రకు సంఘీభావం



మొల్లి గణేష్‌కు సంఘీభావం తెలియజేస్తున్న వంశీకృష్ణ యాదవ్

పెదగంట్యాడ: విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయవద్దని కోరుతూ మండలానికి చెందిన మొల్లి గణేష్ అనే యువకుడు విశాఖ నుంచి తిరుపతి వరకూ పాదయాత్ర ప్రారంభించారు. ఉక్కు సంకల్పంతో ఆయన చేపట్టిన యాత్రకు మండలంలోని సీతానగరానికి చెందిన, ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో పలువురు ఉక్కు కార్మికులు అన్నవరం వెళ్లి పాదయాత్ర చేస్తున్న మొల్లి గణేష్‌కు సంఘీభావం తెలిపారు. ఈ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.